విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

పోరాటాలకు సిద్ధం కండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు..

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కావాలని, త్రాగు సాగునీరుకై ఉద్యమిస్తామని, మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న పన్నులపారానికి వ్యతిరేకంగా త్రాగునీటి సమస్యకై పోరాటం కొనసాగించాలని,అదే విధంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలలలో భాగంగా ఆంధ్ర ప్రజల మనోభావాలను జగన్ తాకట్టు పెట్టారని 1750 కోట్ల లంచాలకు పాల్పడం సిగ్గుచేటైన విషయమని ఆదానితో జగన్ చేసుకున్న ఒప్పందాలను బహిర్గతం చేయాలని జగన్ ఆదానిలను అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆత్మకూరు కార్యదర్శి టి.ప్రతాప్ అధ్యక్షతన సీపీఐ ఆత్మకూరు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల తీవ్ర వేశాయని గత పాలకులు ప్రజా సమస్యలను విస్మరిం చాలని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొంటుపడిందని మున్సిపాలిటీలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని వారన్నారు.రాబోయే రోజుల్లో నియోజక వర్గ ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం కొనసాగిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ ఒప్పందాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ముం దు నుంచి సీపీఐ ఆరోపిస్తుందని అయినా ఈ వ్యవహారంపై పట్టించుకోవడం లేదన్నారు.ఈ అవినీతి వ్యవహారంపై అక్టో బర్ 24 న్యూ యార్క్ డిస్ట్రిక్ కోర్ట్ లో కేస్ నమోదు అయిందన్నారు.ఆ కేసులో ఆదాని పెద్ద ఎత్తున లంచాలు ముట్ట చెప్పినట్లు తేలిందని రాష్ట్రంలో ఆదానితో లాలుచబడి లొంగి పోయి రాష్ట్రంలోని పోర్టులు విద్యుత్తును ముట్టజెప్పిన మాజీ సీఎం జగన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందులో ఉన్న ముఠాను అరెస్టు చేయాలని వారు కోరారు.ఏపీలో ఆదాని గ్రూప్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారి డిమాండ్ చేశారు.పల్లి మండలంలోని ఎత్తిపోతల పథకాలను పూర్తిచే యాలని సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికై పోరాటం చేయాలన్నారు పాములపాడు మండలంలో నెల కొన్న సమస్యల పరి ష్కారానికి పోరాటం కొనసాగించాలన్నారు. సిపిఐ జిల్లా నాయ కులు ఎం.రమేష్ బాబు,ఆత్మకూరు పాములపాడు కొత్తపల్లి మండలాల కార్యదర్శులు వెంకట శివుడు, సుధాకర్,ఏసేపు, చాంద్బాషా,లాలు,మహిళా సంఘం నాయకులు మూర్తు జాబి, స్వాతి, నాయకులు పాల్గొన్నారు.

పాత సమస్యలకే దిక్కులేదు.. కొత్త సమస్యలు ఎలా..?

విశాలాంధ్ర – వెలుగోడు : గత సమావేశములో ప్రస్తావించిన సమస్యలే పరిష్కారం కాలేదు, కొత్త సమ స్యలు ఎలా చెప్పాలంటూ ప్రజాప్రతినిధులు అధికారు లను ప్రశ్నించారు. వెలుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారము మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెలుగోడు సర్పంచ్ జయపాల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నసిరుద్దీన్,మిగతా వారు విద్యుత్తు, త్రాగునీటి సమస్యలను తీర్చాలంటూ ప్రశ్నించారు. గత సమస్యలే పరిష్కారం కానప్పుడు సమావేశాలకు ఎందుకు రావాలంటూ నాయకులు ప్రశ్నించారు.ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి,ఏవో నరసింహారెడ్డి మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

26న మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నందికొట్కూరు : ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం రోజున నంద్యాల జిల్లా కేంద్రంలో చేపట్టబోయే కార్మిక, కర్షక మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా నాయకులు రఘురాం మూర్తి పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో కార్మికులతో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ఏఐటీయూసీ నాయకులు వీరస్వామి, శంకర్, రాముడు,తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: నవంబర్ 28,30 తేదీ బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలో నిర్వహించబడే 43 సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జ్యోతి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ సవిత్నాథ్ రెడ్డి ,ప్రిన్సిపల్ సింధూరి మేడం ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న నట్లుగా తెలిపారు విద్యార్థి జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తారని ఆశిస్తున్నాను బాలల విభాగంలో 9 క్లాస్ శరత్ కుమార్ రెడ్డి ఎంపికైన విద్యార్థి అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించేలా కృషి చేయాలని కోరుతూ ఇందులో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయులు పరమేశ్వరరెడ్డి ,నాగార్జున, శృతి, సురేష్‌లు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త ఆందోళను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్ : దేశవ్యాప్తంగా 26న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నంద్యాల పట్టణ ఏఐటీయుసి కార్యదర్శి డి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పబ్లిక్ టాయిలెట్స్ వర్కర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం కార్మికులతో కలిసి కరపత్రాలను శ్రీనివాసులు విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26వ నంద్యాల జిల్లా కేంద్రంలో చేపట్టే ప్రదర్శన, ధర్నా విజయవంతం చేయాలని కోరారు.

వ్యక్తిత్వ వికాసం అభివృద్ధికి మార్గం

విశాలాంధ్ర – రుద్రవరం : వ్యక్తిత్వ వికాసం మనిషి అభివృద్ధికి మార్గంగా చూపబడుతుందని ట్రైనర్ సలీం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పర్సనాలిటీ డెవలప్మెంట్ పైన ట్రైనర్ సలీం అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపల్ నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం అనేది కాలక్రమేణా వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, మార్చడం వంటి ప్రక్రియను సూచిస్తుందన్నారు.ఇటువంటి అభివృద్ధి మనిషి జీవిత కాలంలో సహజంగా సంభవించడం కానీ ఉద్దేశపూర్వక ప్రయత్నాల ద్వారా కూడా దీనిని సవరించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాలుగోన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడిని ఆదుకున్న రెడ్ క్రాస్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : ఇటీవల బండిఆత్మకూరు మండలం జిసి పాలెంలో గుడిసె కాలి సర్వం కోల్పోయిన ఆకుమల్ల ఆంజనేయుడు కుటుంబానికి జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ గౌరవాధ్యక్షురాలి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో ఆంజనేయుడు కుటుంబానికి ప్రస్తుతానికి కావలసిన కిచెన్ సెట్, వంట సామాగ్రి, బియ్యము, కూరగాయలు, బెడ్ షీట్, తార్పాల్ పట్టాలను బండి ఆత్మకూరు ఎమ్మార్వో, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ ఆల్ఫ్రెడ్ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిసి పాలెం విఆర్ఓ ఈశ్వర్, రెడ్ క్రాస్ సభ్యులు సంతజుటూరు శ్రీనివాసులు, షరీఫ్, మోహన్, వెంకటేష్, ఎం వెంకటేష్, భరత్, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామంలో శ్రీకృష్ణ మందిరంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మాసం బహుళ అష్టమి సందర్భంగా భక్తులు తరలివచ్చి దేవదేవుడైన శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో గీతా పారాయణం చేశారు. విచ్చేసిన భక్తులకు బొజ్జ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం గావించారు. కార్తీకమాసం నాలుగవ శనివారం సందర్భంగా మండలంలోని కోరుమాను పల్లి గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ గుండం ఆంజనేయ స్వామి నందు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పోలింగ్ బూతులు తనిఖీ

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : జిల్లా ఎన్నికల అధికారి నంద్యాల జిల్లా ఆదేశాల మేరకు 135 – శ్రీశైలం నియోజకవర్గము ఆత్మకూరు మండలంలోని వెంగల్ రెడ్డి నగర్, మరియు మార్కెట్ యార్డ్ పోలింగ్ స్టేషన్ల యందు శనివారం రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్పెషల్ క్యాంపింగ్ కార్యక్రమం నిర్వహించిన తాసిల్దార్ రత్న రాధిక,డిప్యూటీ తాసిల్దార్,వీఆర్వోలు పాల్గొన్నారు.

సెకీతో ఒప్పందంపై సీబీఐచే విచారణ జరిపించాలి

అలగనూరు రిజర్వాయర్, 98జీఓ పై అసెంబ్లీలో లేవనేత్తిన ఎమ్మెల్యేకి అభినందనలు
సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : విద్యుత్ కొనుగోలు ఒప్పందాలలో భాగంగా ఆంధ్ర ప్రజల మనోభావాలను జగన్ తాకట్టు పెట్టారని 1750 కోట్ల లంచాలకు పాల్పడం సిగ్గుచేటైన విషయమని ఆదానితో జగన్ చేసుకున్న ఒప్పందాలు అన్నింటిపై సిబిఐచే విచారణ జరిపించాలని అనేక సంవత్సరాలనుండి పెండింగ్ సమస్యలు 98జీఓ ఉద్యోగాలు,అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్ పట్టణ,త్రాగునిరు విషయం పై ఎమ్మెల్యే అసెంబ్లీ లో మాట్లాడటం మంచిదని అభినందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అన్నారు. శనివారం జూపాడు బంగ్లా లో ని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు లతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఇంటి స్థలాలకై 30 వరకు దరఖాస్తు : రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మూడు సెంట్ల సాధనకై నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని కోరుతూ ఈ నెల 30 వరకు సచివాలయాలు తాసిల్దార్ కార్యాలయాల్లో అర్జీలు సమర్పిస్తున్నామన్నారు. సిద్దేశ్వరం, చాబోల్, బన్నూర్, దళిత, గిరిజనులకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నందికొట్కూరు నియోజవర్గంలోని మిడుతూరు, అలగనూరు రిజర్వాయర్ సమస్యపై నందికొట్కూరు పట్టణ త్రాగునీటి సమస్యపై అసెంబ్లీలో గలమెత్తిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాగబుల్ బాషా,పుల్లన్న రమణ తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి ప్రణాళిక సిద్ధం చేసుకోండి

ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : డిసెంబర్ 7వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ యాక్షన్ ప్లాన్ పై దిశా నిర్దేశం చేశారు. డీఈఓ జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్షణ అభియాన్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి షెడ్యూల్ విడుదల చేసిందని ఈ మేరకు అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంఈఓలు, హెడ్మాస్టర్ లను ఆదేశించారు. ఫ్లెక్సీ పై ఎలాంటి ఫోటోలు లేకుండా కేవలం పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో తయారుచేసి వేదికపై ప్రదర్శించాలన్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు ప్రతి పేరెంట్ కు అందజేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వపు విద్యార్థులకు కచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు, పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల గదులతో పాటు పరిసర ప్రాంతాలలో 100 శాతం పారిశుద్ధ చర్యలు ముమ్మరంగా చేపట్టి స్థానికంగా లభ్యమయ్యే పుష్పాలతో పాఠశాలను సుందరీకరించాలన్నారు. నిర్వహణకు అవసరమయ్యే బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించిందని అనవసరపు ఖర్చు చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. తరగతి గదులలోని బోర్డులపై చక్కటి కొటేషన్లు విద్యార్థులచే వ్రాయించాలన్నారు. వేదికపై రాజకీయ ఉపన్యాసాలు లేకుండా పిల్లలు ఎలా చదువుతున్నారు, తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారు. చెడు వ్యసనాలు ఉంటే బహిర్గతం చేసి పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే ఉపన్యాసాంశాలు మాత్రమే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అందుబాటులో లేని బిఎల్వోలు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలవద్ద బిఎల్వోలు శనివారం అందుబాటులో లేకపోవడంతో ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సంఘం ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద కొత్త ఓటర్ల నమోదుకు చేర్పు మార్పుల కొరకు రెండు రోజులు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టింది. మొదటి రోజైన శనివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల లోని పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు కనబడలేదు. బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదుతో పాటు చేర్పులు మార్పులు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తారని ఉన్నతాధికారులు ఒకవైపు ప్రకటిస్తున్న క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మండల కేంద్రంలోనే బిఎల్వోలు అందుబాటులో లేకుంటే గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిస్థితి అంచనా వేయవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

వినుతులు స్వీకరించిన మంత్రి

విశాలాంధ్ర– బనగానపల్లె : నియోజవర్గ కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. జిల్లా నియోజవర్గ కేంద్రం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వినుతులు అందించారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని సంబంధిత అధికారులకు పంపించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ఐదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ అన్నారు. శనివారం కోర్టు ఆవరణంలో ఆయన పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఆళ్లగడ్డ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ అధికారులతో లోక్ అదాలత్ ద్వారా రాజీకి అర్హమైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాజకీయ అర్హమైన అన్ని క్రిమినల్ కేసులను,సివిల్ తగాదాలను జాతీయ లోక్ అదాలత్ నందు పరిసరిస్తామన్నారు. ఆళ్లగడ్డ కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. ఈ సమావేశంలో ఏపీపీ సోమశేఖర్ రెడ్డి, సుబ్బయ్య, గోపాలకృష్ణ , సిఐలు చిరంజీవి, కంబగిరి రాముడు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని కోటా వీధిలో వెలసిన అతి పురాతన ఆలయమైన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో కార్తీక మూడవ శనివారం సందర్భంగా కార్తీకదీపం మరియు జ్వాలా తోరణాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఆలయానికి చేరుకొని దీపాలను వెలిగించారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రము 365 ఒత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తే రోజుకు ఒక వత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి అని మహిళల విశ్వాసం. అనంతరము జ్వాలా తోరణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడం సతీష్ కుమార్, మేడం రవిశంకర్, వేటూరి రమణ, బాలరాజు, సన్నిధి శ్రీనివాసులు (ఫోటో), చెన్నకేశవ స్వామి భజన బృందం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : జూపాడు బంగ్లా గ్రామంలోని సీసీ రోడ్డు పనులను టిడిపి సీనియర్ నాయకులు కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచులు రవికుమార్, సుధాకర్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లాలో ప్రజల సౌకర్యార్థంగ రోడ్డు సమస్యలు తీర్చేందుకు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య సహకారంతో 10 లక్షల రూపాయలతో నీలిపల్లె పేటలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులను చేపట్టామని వారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షాలు, సుబ్బన్న, పి ఆర్ ఏ ఈ బషీర్, సచివాలయ ఇంజనీర్లు మనోజ్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల కోసం రూ.5000 డొనేషన్

విశాలాంధ్ర – కోవెలకుంట్ల : నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ గురుకుల పాఠశాల లో రాజ్యాంగ రచయిత బుద్ధుడు, బౌద్ధ ధర్మం అనుసరించిన డా:బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర కు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో నెగ్గిన విద్యార్థులకు రాజ్యాంగం,బుద్ధుడు,బౌద్ధ ధర్మం, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుమానంగా ఇవ్వాలి అని బుద్దేస్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఓబయ్య లాయర్ మరియుటీడీపీ ఆక్టివ్ లీడర్ అల్లిహుస్సేన్‌కి స్పాన్సర్ చేయమని అడగగా ఈరోజు తన కార్యాలయానికి పిలిపించి 5000 రూపాయలు స్పాన్సర్ చేయడం జరిగింది.

143 మంది సివిల్ పోలీసులకు స్థానచలనం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల జిల్లాలో పోలీస్ శాఖలో సాధారణ బదిలీలలో భాగంగా ఒకే పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్న 143 మంది పోలీసు సిబ్బందికి ఈ రోజు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో బదిలీలు చేశారు. ఈ బదిలీల్లో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఎంత మంది వచ్చారు, ఎన్ని ఖాళీలున్నాయని తెలుసుకొని వాటి ఆధారంగా బదిలీలు చేశారు. ఇందులో ఏఎస్ఐలు 28 మంది, హెచ్సిలు 60 మంది, పిసిలు 55 మంది ఉన్నారని, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలనేవి సాధారణమని, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పనిచేయుటకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. బదిలీల కొరకు హాజరైన పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలు, స్పౌజ్ కోటాకు ప్రాధాన్యత కల్పించి, గతంలో వారు పనిచేసిన స్టేషన్ లు కాకుండా, వివిధ పోలీసు స్టేషనుల్లో ఏర్పడిన ఖాళీల ఆధారంగా బదిలీలతో భర్తీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ యుగంధర్ బాబు, డిఎస్పీ లు రామంజినాయక్, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ: జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన ఆళ్లగడ్డ టౌన్లోని శ్రీ అరుణోదయ యుపి స్కూల్ విద్యార్థులు పటాన్ అయినియా, పటాన్ అయన లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి శనివారం అభినందించారు. ఈనెల 29వ తేదీన హర్యానా రాష్ట్రంలో జాతీయ స్థాయిలో తైక్వాండో పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు మరియు అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ అమీర్ భాష ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్ రెడ్డిని నంద్యాలకి వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా డిఇఓ విద్యార్థినిలకు జ్ఞాపికలు అందించి అలాగే కోచింగ్ గురువుగారైన చంద్రమౌళిని సన్మానం చేసి వారిని అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించి నంద్యాల జిల్లాకు, ఆళ్లగడ్డకు పేరు తీసుకొని రావాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు కూడా సహకారం అందించి వారిలోనున్న సృజనాత్మ శక్తిని ప్రోత్సహించాలని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినిల తండ్రి అయిన ముఫ్తీ అబ్దుల్ అజీజ్ ని, హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ , కరస్పాండెంట్ అమిర్ భాష ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ ఆదాయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అడవిలో గల సర్వ నరసింహస్వామి ఆలయ పరిసరాలలో అంగళ్లు ఏర్పాటు చేసుకునేందుకు బహిరంగ వేలంపాటలు నిర్వహించాలని శిరివెళ్ల మండలం మహాదేవపురం, పచ్చర్ల, గాజులపల్లి, ఇతర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఆలయ నిబంధనల మేరకు వేలంపాటలు నిర్వహించి అధిక వేలం పాట పాడే వ్యక్తులకు దుకాణాలు ఏర్పాటు చేసుకునే అనుమతి ఇవ్వడం ఎన్నో సంవత్సరాల నుండి కొనసాగుతున్నదని అన్నారు. అయితే నేడు ఆలయ ఈ ఓ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తనకు ఇష్టమైన వారికి అంగల నిర్వహణకు సంబంధించి అనుమతులు ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన భూముల వేలం పాటలు తలనీలాలు. బియ్యం బేడలు చిరు అంగళ్లు టెంకాయలు బహిరంగంగా వేలంపాటలు నిర్వహించి అధిక వేలంపాటదారునికి అప్పగించడం ఆలయ చరిత్రలో పూర్వం నుండి ఉన్నదని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయాన్ని నమ్ముకుని ఆలయానికి ఆదాయం కల్పిస్తూ బహిరంగ వేలం పాట ద్వారా ఆలయానికి రెవెన్యూ ఆదాయం కల్పిస్తూ చిన్నపాటి అంగళ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల కడుపు కొట్టే ప్రయత్నం చేయరాదని ప్రజలు భక్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

జుర్రేరు వంతెన పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర – బనగానపల్లె : పట్టణంలోని జుర్రేరు వంతెన పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. బనగానపల్లె పాత బస్టాండ్ వద్ద జుర్రేరు వంతెన మరమ్మతు పనులను ఇటీవల చేపట్టడం జరిగింది. జుర్రేరు వంతెన పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని వంతెన మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు ఉప సర్పంచ్ బురానుద్దీన్, వార్డు మెంబర్ అత్తర్ కలం, శరత్ కుమార్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్ లను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్నారూత్ పాల్గొన్నారు. గత సంవత్సరం 2023-2024 సాయుధ దళాల పతాక దినోత్సవానికి అధికంగా రూ.4,12,000/-విరాళాలను అందించిన నంద్యాల గుడ్ షెప్పర్డ్ స్కూలు ప్రిన్సిపల్ ఎల్.జెస్సీపాల్ తరపున ఐ.శామ్యూల్, కరెస్పాండెంట్ కు ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అందజేశారు.

జాతీయస్థాయిలో 18వ ర్యాంక్

విద్యార్థిని అభినందించిన టీడీపీ యువ నేత భార్గవరామ్



విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు రామచంద్రాపురం గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు సాధించాడు. రామచంద్రపురం గ్రామానికి చెందిన గడ్డిపాటి నాగరాజు కుమారుడు యశ్వంత్ కుమార్ ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా చెన్నైలో పనిచేస్తూ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) పరీక్ష రాసి జాతీయస్థాయిలో 18వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ ను తాలూకా టిడిపి యువ నాయకులు భార్గవరామ్ శనివారం ఆళ్లగడ్డలోని తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకునే విద్యార్థులకు భూమా కుటుంబం అండగా ఉంటుందని యశ్వంత్ కుమార్ ఉన్నత స్థాయికి చేరుకుని ఆళ్లగడ్డ పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలన్నారు.

టీడీపీ నాయకుల శ్రమదానం

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని భవాని నగర్‌లో టీడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌భాష, నాలుగవ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శనివారం శ్రమదానం చేసారు.ఈ సందర్భంగా భవానినగర్‌లో రోడ్డు మట్టిని చదును చేసి గుంతలను పూడ్చారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో పట్టణంలోని పలు వీధుల్లో సిసిరోడ్లు,మురికి కాలువల నిర్మాణాలు చేపడుతామన్నారు.కార్యక్రమంలో టీడిపి నాయకులు కొలిమి హుసేన్ వలి,హనీఫ్,ఖలీల్,రాజేంద్ర,టైలర్ ఖాదర్, నరసింహా,జెట్టి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

నారాయణలో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వేగవంతమైన పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి అంశాలు తప్పనిసరిగా అవసరమని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు సూచించారు. స్థానిక ఎలుకూరు బంగ్లా ఆవరణలోని నారాయణ పాఠశాలలో శనివారం మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వకృత్వ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు విభిన్న నైపుణ్యాలను అలవార్చుకోవాలని సూచించారు. కొత్త విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తే సబ్జెక్టు పై అవగాహన పెంచుకుని మరింతగా నైపుణ్యాలు సాధిస్తారని అన్నారు. ప్రస్తుతం వేదికలపై నిలబడి మాట్లాడడానికి భయపడుతున్న తరుణంలో నారాయణ విద్యాసంస్థలు ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని, విద్యార్థులకు ఇలాంటి పోటీలు జరపడం వల్ల భాషా పరిజ్ఞానం, కొత్త అంశాలపై అధ్యయనం చేయడానికి సులభం అవుతుందన్నారు. విద్యార్థులు ఎంపిక చేసుకున్న భావాలను వేదికపై వ్యక్తం చేశారు. పోటీలలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ డి విభాగాదిపతులు నరేష్, భారతి, రుపోక్స్, ఏ జి యం రమేష్ కుమార్, అన్వర్ బాషా, రామాంజనేయులు, క్లస్టర్ ప్రిన్సిపల్, ప్రిన్సిపల్స్, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్, కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రైతు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో నగర ముఖ్య నాయకులు సమావేశం నగర డిప్యూటీ కార్యాదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మునెప్ప మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు జరిగే కార్మిక,రైతు ప్రదర్శనను జయప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 10కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో నవంబరు 26 దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూలులో జరిగే ర్యాలీ నిరసన ధర్నాకు పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు పదేళ్ల క్రితం పెట్టిన 15 డిమాండ్లలో ఏ ఒక్క కోర్కెను మోడీ ప్రభుత్వ నెరవేర్చలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు, రైల్వే, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులు నిరుద్యోగులతో తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 జరిగే కార్మిక కర్షక ఐక్య ధర్నాలో పెద్దసంఖ్యలో నిరుద్యోగులు, కార్మికులు, రైతులు,కౌలు రైతులు,ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రహిమాన్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బీసీ మధు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అమీ జాబి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ప్రజలకు రెవిన్యూ ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి సేవలు చేయాలని ఆదోని సబ్ డివిజన్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. శనివారం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను తనిఖీ చేశారు. అధికారులతో ప్రగతి నివేదికను అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవిన్యూ ఉన్నతాధికారులు చెప్పిన పనులను గడువులో పు పూర్తి చేయాలని కుంటి సాకులు చెబితే సహించని అన్నారు. రెవెన్యూ ప్రగతి గురించి తాసిల్దార్ సతీష్‌తో అడిగి తెలుసుకున్నారు.నాన్ అగ్రికల్చర్ భూ పరిశీలనలో గ్రామ సేవకులు లేకపోవడంతో గ్రామ సేవకుల గురించి వాకబు చేశారు.

సర్వసభ్య సమావేశంలో తాగునీటిపై చర్చ..

విశాలాంధ్ర - గూడూరు : మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై అధికారులు ప్రజా ప్రతినిధులు చర్చలు జరిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కే.సునిత అధ్యక్షతన నిర్వహించిన సర్వ సమావేశంలో తహశీల్దార్ కే.రామాంజనేయులు,ఎంపీడీవో శివ నాగ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది తెలిపారు. జూలకల్లు గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని నిధులు మంజూరు చేయించి పైపులు ఏర్పాటు చేయాలని సర్పంచ్ విద్యావతి సర్వసభ్య సమావేశంలో మొరపెట్టుకున్నారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలిపారు. ముందుగా రెవిన్యూ, విద్య, వైద్యం, శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, వ్యవసాయం వంటి శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో వివరించారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు గుడ్ షెఫర్డ్ విద్యార్థి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు పట్టణంలోని నంద్యాల చెక్ పోస్ట్ దగ్గరలో గల గౌతమి నగర్‌లోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థి యశ్వంత్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏసు దాసు తెలిపారు. అక్టోబర్ నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి నవంబర్ 29 నుండి డిసెంబర్ ఒకటో తారీకు వరకు బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలో జరుగుతున్న 43వ జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ జట్టుకి తమ స్కూల్ విద్యార్థి ఎంపికవ్వడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు లక్ష దీపోత్సవంను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - వెల్దుర్తి : కార్తిక దామోదర లక్షదీపోత్స వాన్ని అందరు కలిసి విజయవంతం చేద్దామని మండల టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ. జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం కర్నూలు వారి ఆధ్వర్యంలో కార్తీక దామోదర మాసాన్ని పురస్కరించు కొనిచేస్తున్న ఈ లక్షదీపోత్సవ కార్యక్రమం ఈనెల 25న సోమవారం నుండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ క్రిష్ణమూర్తి, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాజరవుతారు.పూజ్యశ్రీ రూపేశ్వర చైతన్యదాస్చే దామోదర లీల ప్రవచనము ఇస్కాన్ తిరుపతి వారిచే ఉంటుందన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. మండలంలోనిప్రజలు, పార్టీశ్రేణులు కుటుంబ సమేతంగా హాజరై ఈమహాకార్యంలో పాల్గొని ఆశీర్వచనాలు పొందాలని ఆయన కోరారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర - ఆలూరు : ఈనెల 27,28,29, 30 తేదీలలో విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మం డల కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి రవి,శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ విద్యా ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా మహాసభలలో చర్చించి ఉద్యమాలకు సన్నద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అంజి, రంగన్న, రాజు, రామాంజినేయులు, సిద్ద తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతులు తనిఖీ

విశాలాంధ్ర - సి.బెళగల్ :మండల పరిధిలోని మారం దొడ్డి గ్రామంలో 187, 188 పోలింగ్ బూత్లను సి.బెళగల్ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి శనివారం తనిఖీ చేశారు. స్పెషల్ క్యాంపింగ్ లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు గడిచి పోయిన రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఉద్యోగాల భర్తీ గురించి మాట్లాడకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు నిరాశ ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల పై శ్వేత పత్రం విడుదల చేసి వాటి భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి డిమాండ్ చేశారు. శనివారం సీఆర్ భవన్ నందు ఫిబ్రవరి 6 నుండి 9 తేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా నిరుద్యోగులందరికీ మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఐదు నెలలు గడిచిన ప్రభుత్వ నోటిఫికేషన్‌ల గురించి మాట్లాడకుండా కనీసం అసెంబ్లీ సమావే శాల్లో నిరుద్యోగ భృతి గురించి స్పష్టంగా చర్చించక పోవడం సిగ్గుచేటన్నారు. ఈ మహాసభల్లో సమగ్ర యువజన విధానం,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్,నూతన పరిశ్రమల స్థాపన యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్,కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి రాయలసీమ యువతకు ఉపాధి కల్పించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని, మహిళల రక్షణకై సమగ్ర చట్టాలు తేవాలని వివిధ రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభలో అధిక సంఖ్యలో యువతి, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బీసన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాపిర్ భాష ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కుమారు, గోపి, అస్లాం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటును నమోదు చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జనవరి 2025 ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్లునిండుతున్న యువత ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష విజ్ఞప్తి చేశారు.శనివారం "స్పెషల్ సమ్మరీ రివిజన్-2025"లో భాగంగా కర్నూలు అర్బన్ పరిధిలోని స్థానిక ఎస్టీబిసి కళాశాలలోని 35,36,37,38,39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 లో భాగంగా శని, ఆది వారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోం దన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగా ఓటరు నమోదుతో పాటు తొలగింపులు, పేరు, చిరునామా మార్పు కోసం బిఎల్వోలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయి. తాత్కాలికంగా షిఫ్ట్ అయిన వారిని ఏ ఫామ్ ద్వారా షిఫ్ట్ చేస్తారు. శాశ్వతంగా షిఫ్ట్ అయ్యే ఓటర్లను ఏ ఫామ్ ద్వారా వారిని బదిలీ చేస్తారు. డెత్ కేసులకు సంబంధించి ఏ ఫారం ద్వారా వారిని తొలగిస్తారని, అదే విధంగా సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అని కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డెత్ కేసులకు సంబంధించిన ఓటర్ల తొలగింపులో డెత్ సర్టిఫికెట్, ఇంటి పక్కన ఉన్న వారి పంచనామా అన్నీ జాగ్రత్తగా తీసుకొని వెరిఫై చేసుకొని వారిని తొలగించాలన్నారు. ఓటర్ల ముసాయిదా ఓటర్ల జాబితా-2025 లో భాగంగా అక్టోబరు 29వ తేది నుండి నవంబరు 28వ తేది వరకు తాత్కాలిక షిఫ్ట్, శాశ్వత షిఫ్ట్, డెత్ ఓటర్లకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ ను డిసెంబరు 24వ తేదీ లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్టీబిసి కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.ప్రశాంతి సామ్ తదితరులు ఉన్నారు.

పత్తికి మద్దతు ధర రూ.10 వేలు ప్రకటించాలి

తేమ శాతం చెప్పి సీసీ కేంద్రాల్లో తక్కువ ధరకే కొనుగోలు..
రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం

విశాలాంధ్ర - గూడూరు : ప్రస్తుతం ఉన్న మద్దతు ధర కంటే పత్తికి రూ.10 వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామ సమీపంలోని సిసిఐ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, రైతు సంఘం జిల్లా సహాయక కార్యదర్శి డి.శ్రీనివాసులు పరిశీలించి స్థానిక పత్తి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు చేసే సీసీఐ కేంద్రాల్లో పత్తి రైతులు మోసాలకు గురవుతున్నారని చెప్పారు.తేమ శాతం పేరు చెప్పి పత్తిని తక్కువ ధరకే కొనుగోలు చేయడంతో పాటు అధిక శాతం తేమ ఉంది అంటూ రైతులు తెచ్చిన పత్తిని ఏకంగా వెనక్కి పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. దీంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి 8 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని మిగిలిన పత్తి వెనక్కి తీసుకెళ్లాలని సిసిఐ అధికారులు చెప్పడం సరికాదని వారు అన్నారు. రైతులు పండించిన పత్తిని నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని,మద్దతు ధర పదివేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలు,బాధలు గుర్తించి ఎలాంటి నిబంధనలు లేకుండా పత్తి కొనుగోలు తీవ్రతరం చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి కృష్ణ నాయక్, రైతు సంఘం నాయకులుపుల్లన్న, దొడ్డి పాడు భాష, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మిరప పంటను రక్షించుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా చలిని తట్టుకునేలా మిరప పంటను రక్షించుకోవాల్సిన బాధ్యత రైతులకు ఉందని యుపిఎల్ సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరికృష్ణరావు రైతులకు సూచించారు.శనివారం కోడుమూరు పట్టణంలోని స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో యుపిఎల్ ట్రేడియం విశ్వాస యాత్ర కార్యక్రమంలో భాగంగా మిరప పంట రక్షణ,మందుల వాడకం,పంట దిగుబడులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కుళ్ళు,ఆకు మచ్చ,కొమ్ము ఎండు, బూడిద తెగుళ్లు వంటివి ఎక్కువగా పంటల ఆశిస్తున్నాయన్నారు. పంట తెగుళ్ల నివారణ కోసం యుపిఎల్ కంపెనీ నూతన తయారుచేసిన,కొత్త ఉత్పాదన ట్రెడియం అనే కొత్త రసాయనిక మందును పిచికారి చేయాలన్నారు.ఎకరాకు 800 గ్రాముల చొప్పున మిరప పంటకు పిచికారి చేస్తే తెగుల నుంచి మిరప పంటలను రక్షించుకోవచ్చు అని వివరించారు. అనంతరం మిరప పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించిన రైతు తిప్పనూరు పెద్దారెడ్డి తోపాటు ఆయా గ్రామాల రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి,శ్రీనివాసులు, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను వేరుచేసి సంపద సృష్టించాలి

విశాలాంధ్ర - కల్లూరు : గ్రామాలలో వచ్చే తడి పొడి చెత్తను వేరుచేసి డంపు యాడుల్లో నిలువ చేసి నిర్ణీత సమయంలో ఎరువులుగా సిద్ధం చేసి వాటి ద్వారా వచ్చే సంపదను గ్రామాల అభ్యున్నతి పై ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కోఆర్డినేటర్ మంజుల వాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దకొట్టాల గ్రామ పంచాయతి నందు చెత్త సంపద కేంద్రాన్ని జిల్లా కోఆర్డినేటర్ మంజుల వాణి అక్కడ జరుగుతున్న పనితీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద కేంద్రాలు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడడమే కాకుండా అనునిత్యం రైతాంగానికి మంచి ఎరువులను అందించే కేంద్రంగా కూడా దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగ సాగుతుంది. టిడిపి గ్రామ అధ్యక్షులు మునెప్ప, నరసప్ప, మల్దకల్, యూనిట్ ఇంచార్జీ హనుమన్న లు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం పొందిన వారు ఎవరైనా ఆకస్మికంగా మృతి చెందితే కుటుంబానికి 5 లక్షలు, కుటుంబానికి వైద్య, విద్య, ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టుకుని ఆదుకొంటుందన్నారు. ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ బాలికల వసతి గృహం మంజూరుకు మంత్రి హామీ..

విశాలాంధ్ర-పత్తికొండ: జిల్లాలో వెనుకబడిన పత్తికొండ మండలంలో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం మంజూరు కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ,ఎంపీ బస్తిపాటి నాగరాజు లు హామీ ఇచ్చినట్లు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ తెలిపారు. శనివారం కర్నూలుకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, ఎంపీ బస్తిపాటి నాగరాజు ల ను లోక నాథ్ కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలను వివరించారు. పత్తికొండ కేంద్రంగా ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని మంజూరు చేయాలని మంత్రి ఎంపీ కి తెలుపగా సానుకూలంగా స్పందించారన్నారు. కోవిడ్ కన్నా ముందు గుంతకల్ నుండి తిరిగే రైళ్ల ను పునః ప్రారంభించాలని, అమరావతి ఎక్స్ప్రెస్ రైలు తుగ్గలి లో ఆపాలన్నారు. స్పందించిన మంత్రి, ఎంపీ లు సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మండలంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ సహకారంతో రూ 3 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వివిధ కాలనీల్లో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్. రవీంద్రబాబు అన్నారు. శనివారం కమిషనర్ అధికారులతో కలిసి కల్లూరు ఎస్టేట్‌లో పర్యటించారు. కాలనీలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ సమయంలో రహదారి గుంతలమయంగా మారిందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, రహదారి మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పది లక్షలు విరాళం

విశాలాంధ్ర -వెల్దుర్తి : మండల పరిధిలోని ఎస్.బోయినిపల్లె జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి గ్రామ పెద్దలు అయిన నర్సింగ్ కాంతారెడ్డి 10 లక్షల విరాళం ప్రకటించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కాజా బేగ్‌ను అభినందించారు.

గెస్ట్ లెక్చరర్ రంగమ్మను తొలగించాలి

విశాలాంధ్ర - కర్నూలు : కోసిగి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న రంగమ్మను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఈరేష్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో డివిఈఓ కార్యాలయం నందు డివిఈఓ వై.పరమేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న రంగమ్మ నిత్యం విద్యార్థులను వేధిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తుం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు కళాశాల సమయానికి కళాశాలకు రాకపోతే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే ఆరుబయట పెట్టి, గుంజీలు తీయిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అదేవిధంగా ఏదైనా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్తే, వినకుండా సమస్యలను చెప్పిన విద్యార్థులపై ప్రతీకారం తీర్చుకునేందుకు గేటు దగ్గరే మోకాళ్లపై కూర్చోబెట్టడం జరుగుతుం దని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై ప్రిన్సిపల్‌కి వివరిస్తే, ప్రిన్సిపాల్ కూడా రంగమ్మకి వత్తాసు పలకడం జరుగుతుందని పిల్లలే తప్పులు చేస్తున్నారని, పిల్లల వైపే తప్పులు చూపిస్తూ,రంగమ్మను రంగమ్మను రక్షిస్తుందని అన్నారు. జిల్లా వృత్తి విద్యా అధికారి స్పందించి,తక్షణమే రంగమ్మ గారిని విధులనుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ఆమోదం తెలిపి రాయలసీమ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. హైకోర్టు ఏర్పాటు రాయలసీమ ప్రజల హక్కు అని, శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలోనే హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

తేనేటి విందులో బీసీ మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు జిల్లా కేంద్రంలోని 17 వార్డు ఏ క్యాంపు నందు కీర్తిశేషులు డాక్టర్ పుల్లన్న కూతురు శ్రీ లీలమ్మ గృహానికి మంత్రి సవితమ్మ తేనేటి విందుకు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురవ సంఘం నాయకులు గుడిసె శివన్న, ఎం.కె.రంగస్వామి,ధనుంజయ,పాలసుంకన్న,బి.వెంకటేశ్వర్లు తిరుపాలు,పుల్లన్న శివ,కాలింగ,జితేంద్ర,చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

26న ధర్నను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసరావులు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు సమావేశం సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వీరశేఖర్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం. నరసరావులు రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు నాగేష్ పాండు నాగరాజు యూసుఫ్ బాషా బలరాముడు బడే సాహెబ్, రాఘవేంద్ర, భాస్కర్, మధు, శంకర్, శ్రీనివాసులు, మహేష్ మహేంద్ర పెద్దయ్య రాముడు బండ్లయ్య చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా న్యాయ సహాయాలు అందిస్తాం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మహిళలకు న్యాయ సహాయ సేవలందించడమే న్యాయ సేవధికార సంస్థ ఉద్దేశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. శనివారం ఓర్వకల్ మండలం గుడుంబాయి తాండ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలుగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. సునీల్ కుమార్, గుడుంబాయి తాండ గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ

విశాలాంధ్ర -క్రిష్ణగిరి : మండల పరిధిలోని ఎరుకలచెరువు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పత్తికొండ ఆర్డిఓ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల

www.visalaandra.com

కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నాయి బ్రాహ్మణ ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజన కార్యక్రమం బి. తాండ్రపాడు లోని ఆ సంస్థ కార్యాలయంలో దానవీజయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నోపా గౌరవాధ్యక్షులు సిహెచ్ నవీన్ కుమార్,నోపా అధ్యక్షులు పోలీసు వెంకటస్వామి, నోపా ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీపురం రాఘవేంద్ర,శ్రీశైలం నిత్య అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి ఎం. శివయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ అభివృద్ధికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కి కనీసం 1000 కోట్లు కేటాయించి, వడ్డీ లేని రుణాలు సొంత పూచికత్తుపై ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. బ్రాహ్మణులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నోపా ప్రతిభ పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. పదిలో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకంగా రూ 20వేలు అందజేశారు.అనంతరం వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నవ వధూవరులు ఉత్సాహంగా పాల్గొని వారి బయోడేటాలను ఇచ్చారు.

ఇతరుల మెప్పు కోసమే కల్పిత ప్రచురణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఇతర నేతల మెప్పు కోసమే ఓ పత్రికలో కల్పిత ప్రచురణలు చేస్తూ తమ ఇమేజ్ను దెబ్బతీసేందుకు కుట్రలు పన్నడము ఎంతవరకు సమంజసమని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలియజేశారు. శనివారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆదేశానుసారంతో ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉంటూ ప్రభుత్వము చేత అనుమతి పొంది టిడిపి సీనియర్ నాయకులు కపటి మాధవ గరుసు తోలుకోవడంలో తప్పు ఏముందని నిజా నిజాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గరుసు తవ్వేందుకు ఎస్.కొండాపురం సర్వేనెంబర్ 1లో 2:50ఎకరాలు గాను తాసిల్దార్ “నో అబ్జెక్షన్ సర్టిఫికెట్” ఇచ్చారని,మైనింగ్ అధికారుల చేత కూడా బంట్రోతుల మాధవ పేరు మీద అనుమతులు పొందిన సర్టిఫికెటు తీసుకోవడం జరిగిందని గుర్తు చేస్తూ సర్టిఫికెట్లను మీడియాకు చూపారు. గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అనుచరుడు కపటి మాధవ అంటూ పత్రికలో ప్రచురించడన్ని ఆమె ఖండిస్తూ,ప్రతి టిడిపి కార్యకర్త నాకు ముఖ్య అనుచరులేనని చెప్పుకొచ్చారు. గరుసు తవ్వడం అనేది ప్రతి రెండు నెలలకు ఒకసారి సంబంధిత డిపార్ట్మెంట్ చేత పర్మిషన్ పొందల్సి ఉంటుందని గుర్తు చేశారు. గుడిసె ఆది కృష్ణమ్మ రాజకీయంగా ఎదగకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని,పత్రికలలో అసంపూర్ణమైన కథనాలు ప్రచురించడం జరుగుతుందన్నారు.అవినీతి అన్నది మా ఇంట వంట లేదని మాది సాంప్రదాయ కుటుంబం గమనించాలని విజ్ఞప్తి చేశారు.బీసీలు రాజకీయంగా సోషల్ సర్వీస్ చేయరాదా,చేస్తే అవినీతి కంపును కట్టపెట్టడం ఎంతవరకు సమంజసం అని తెలియజేశారు. ఇటువంటి “తాటాకు చప్పులకు” భయపడే మహిళా కాదు గుడిసె ఆది కృష్ణమ్మంటే, మేము అవినీతి చెయ్యం మేము భయపడం అంటూ ఘాటుగా మీడియా ముందు మాట్లాడారు. కృష్ణమ్మ చురుకుగా ప్రజల్లో తిరుగుతుందని,ఆమెకు అధిష్టానంతో మంచి పేరు ఉందని,ఏ ఒక్క పదివి రాకుండా అడ్డుకునేందుకే కొందరు వెనకుండి పోయిస్తున్న అసత్య ఆరోపణలేనని విమర్శిస్తూ,ప్రజలు గమనించాలన్నారు. 20ఏళ్లుగా నన్ను ఎంత ఇబ్బందులకు గురిచేసిన, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూనే వస్తున్నానని,పార్టీ ఆదేశాల మేరకు తమ ఆధీనంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. గుడిసె ఆది కృష్ణమ్మ అంటే అధిష్టానం దృష్టిలో మంచి చెరగని ముద్ర వేసుకోవడం నిజమేనని తెలియజేశారు. భవిష్యత్తులో నిజా నిజాలు తెలుసుకోకుండా కల్పిత వార్తలు ప్రచరితం చేస్తే పరువు నష్ట దావా వేయాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.

చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



విశాలాంధ్ర -వెల్దుర్తి: ఈనెల 26వ తేదీన జరిగే దేశవ్యాప్త పిలుపులో భాగంగా అఖిలపక్ష సంయుక్త కార్మిక సంఘాల చలో కలెక్టరేట్ ధర్నాలను జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత పిలుపునిచ్చారు. అంగనివాడి సమస్యలపై కర్నూలు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26వ తేదీ జిల్లాలోని అంగన్వాడీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొనాలని, ప్రధానమైనసమస్యలుఅంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్నుప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, రాష్ట్రవ్యాప్త అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ కి గ్రాడ్యుడిటీ అమలు చేయాలి, మినీ వర్కర్లందర్నీ మెయిన్ వర్కర్ గా గుర్తించాలి, విధులలో చనిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి, ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మట్టి ఖర్చులకి 20 వేలు రూపాయలు ఇవ్వాలి. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు.

26న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ఈనెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న పిలుపునిచ్చారు. శనివారం ఓర్వకల్ మండలం నన్నూరు ,లొద్ది పల్లె, బైరాపురం ,ఉయ్యాలవాడ ,ఉప్పలపాడు ,కొంతలపాడు ,గుట్టపాడు ,ఓర్వకల్ హుసేనాపురం ,బుగ్గ ,సోమయ్యల పల్లె తదితర గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్.మధుసూదన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు టి .మల్లేష్ మాలిక్ భాష సిఐటియు నాయకులు మాసుం భాష లు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ జరిగే ర్యాలీ ధర్నాను కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వేగా జువెలర్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలోని సూరజ్ గ్రాండ్ హొటల్ నందు ఏర్పాటుచేసిన వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ మేనేజర్ బాలు ఆహ్వానం మేరకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో వెడ్డింగ్ జువెలరీ ఎగ్జిబిషన్ కం సేల్ జరుగుతుందని, నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల సూరజ్ గ్రాండ్ హొటల్ నందు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ఎగ్జిబిషన్ లో జువెలరి కొన్న వారికి గోల్డ్ కాయిన్ విన్ అయ్యే అవకాశం కూడా ఉందన్నారు. కావున నంద్యాల, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫిరోజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, కామిని మల్లికార్జున, ఇసుక చాంద్, కాజా, అలీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - హొళగుంద : రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆదోనిసబ్ డివిజన్ కలెక్టర్ మంత్రి మౌర్య భారద్వాజ అన్నారు. హొళగుందలో శనివారం నాన్ అగ్రికల్చర్ భూమిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. భూమి వివరాలు గురించి సర్వేర్ మౌనిష్ ఆచారి తో చర్చించారు అలాగే నాగర కన్విలో రీ సర్వే దరఖాస్తులను పరిశీలించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.సులువాయిలో నాన్ అగ్రికల్చర్ భూమిని విచారించారు. తాసిల్దార్ కార్యాలయం భవనాలను తనిఖీ చేసి అధికారులకు సలహా సూచనలు ఇచ్చారు. రెవెన్యూ సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ మంత్రి మౌర్యభారద్వాజ్ విలేకరులతో మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు ఏవైనా ఉన్న రెవిన్యూ అధికారుల ద్వారా విచారించి పరిష్కరిస్తా మని అన్నారు. భూ సర్వే వల్ల ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. సబ్ కలెక్టర్ వెంట డి ఐ ఓ వేణు సూర్య, తాసిల్దార్ సతీష్, రీ సర్వే డిటి ముకుందరావు, వీఆర్వోలు సుర ఆంజనేయ నాగరాజ, సర్వేయర్లు మౌనేశాచారి, శ్రీనివాసులు, సలీం, సీసీ విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా కేఈ ప్రభాకర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ 70వ జన్మదిన వేడుకలు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు బారీగా తరలి వచ్చిన టీడీపీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేఈ ప్రభాకర్ చే కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ బడుగు బలహీన వర్గాల నేతగా అంచలంచెలుగా ఎదిగి మంత్రిగా, క్రీడాకారునిగా జిల్లాకు అనేక సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈ జగదీశ్వర్‌గౌడ్, కె మహేష్‌గౌడ్, సోమిశెట్టి నవీన్,నాగేంద్ర, రవికుమార్ , ఆర్జారామకృష్ణ పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు మీదనడవలేక పోతున్నాం సార్..

విశాలాంధ్ర - హొళగుంద : మార్లమడకి క్రాస్ రోడ్డు నుండి నాగరకన్వి, హెన్నూరు, కంచగా రబే ళగల్ వరకు రోడ్డు అద్వానంగా ఉన్నదని నడవలేక పోతున్నామని వెంటనే కొత్త రోడ్డు నిర్మించండి సారు అంటూ నాగర కన్వి గ్రామ ప్రజలు శనివారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భారత ధ్వజ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల గ్రామాలకు సక్రమంగా చేరుకోలేకపోతున్నామని వర్షాకాలంలో నానా అవస్థలు పడి తిరుగుతున్నామని వాపోయారు. మట్టి రోడ్డు కావడంతో వర్షం నీరు నిలబడి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. రోడ్డు ఇరువైపులా కంప చెట్లు విపరీతంగా పెరిగాయని రోడ్డు మీద వాహనాలు నడపాలన్న కష్టంగా మారిందని అన్నారు. గ్రామానికి ఎల్ఎల్సీ నీరు సరఫరా చేయాలని ఫ్లోరైడ్ ఉప్పునీటినే త్రాగడం వల్ల మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందారు.గ్రామ సమస్యలు పరిష్కరించ డానికి సంబంధిత అధికారులకు ఆదేశించి చర్యలు తీసుకుంటానని సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భారద్వాజ స్పష్టం చేశారు.

రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తాం

- రెడ్ క్రాస్ సొసైటీ, కాత్యాయని మెడికల్స్ ఆధ్వర్యంలో ఎంఎంఆర్ ఉచిత టీకా శిబిరం
- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బీసీ ఇందిరమ్మ



విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల కాత్యాయని మెడికల్ స్టోర్ ఆవరణము నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కాత్యాయిని మెడికల్ అండ్ సర్జికల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఎంఎంఆర్ టీకా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించగా, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సిఎన్. ఆనంద్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్, కాత్యాయని మెడికల్స్ అధినేత మారుతి కుమార్, సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గసభ్యులు ఉస్మాన్ భాష, పేరుసోమల నాగరాజు తదితరులు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.రెడ్ క్రాస్ మండల కన్వీనర్ సైపుల్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిసి ఇందిరమ్మ మాట్లాడుతూ దాదాపు 650 రూపాయలు విలువైన ఎంఎంఆర్ టీకాను బనగానపల్లె ప్రాంత ప్రజలకు ఉచితంగా అందజేసిన కాత్యాయని మెడికల్ అధినేత మారుతి కుమార్‌ను అభినందించారు.అలాగే ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్న జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సేవలను కొనియాడారు, బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని, అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని ఆమె తెలిపారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సీఎన్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి శనివారం ఉదయం 9 నుంచి 1:00 వరకు బనగానపల్లె కాత్యాయని మెడికల్స్‌లో అందుబాటులో ఉంటానని, అలాగే జబ్బులు రాకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి, తొమ్మిది నెలల వయసు నుండి 14 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి ఒక్కరూ ఎమ్ఎమ్ఆర్ టీకా వేయించుకోవడం మంచిదని. సూచించారు. దాదాపు 650 నుండి 800 రూపాయల వరకు విలువచేసే టీకా వేయడం వల్ల కలిగే ఉపయోగాలు,బాలికలకు ఏవిధంగా ఉపయోగపడుతుందనే విషయాలను వివరించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి సేవలకు ప్రతిరూపమైన బీసీ కుటుంబ సభ్యుల సహకారంతో నియోజకవర్గంలో రెడ్ క్రాస్ సేవలను విస్తరిసామని,ఇందిరమ్మ బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ముఖ్య అతితులను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు సత్య నారాయణ, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సర్పంచులకే అధికారం



విశాలాంధ్ర - నందికొట్కూరు : గ్రామ సచివాలయాల పైన పూర్తి అధికారం గ్రామ సర్పంచులకు ఉంటుందని ప్రతిరోజు సర్పంచులు సచివాలయాలకు వెళ్లి అధికారుల పనితీరుపై పర్యవేక్షించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. శనివారం మండలం కేంద్రమైన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య హాజరు కావడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే కు ఎంపీపీ, ఎంపీడీవో పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి పనితీరుపై నివేదికలను చదివి వినిపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఎక్కువ ఇవ్వని నిధులు మన నియోజకవర్గానికి ఇవ్వడం జరిగిందని కాబట్టి గ్రామాలలో గ్రామ సర్పంచులు డిసెంబర్ 15వ తేదీ లోపల పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి మీకు ఇచ్చిన సిసి రోడ్లను పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా బిల్లులు రావని అధైర్య పడవద్దు అని, పని పూర్తి అయిన మూడు రోజుల లోపే మొత్తం బిల్లులు వస్తాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు నియోజవర్గంలో అన్ని గ్రామాలలో ప్రధానమంత్రి సూర్యగర్ పథకంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నందికొట్కూరు ఎస్ఎస్ ట్యాంక్ నుంచి ఎన్ని గ్రామాలకు నీళ్లు వెళుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఒక బొల్లవరం తప్ప మిగతా గ్రామాలకు రావడంలేదని సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మన గవర్నమెంట్ వచ్చిన కూడా 30%, 40% లెస్ కు టెండర్లు ఎలా వేస్తారని మీరు బిల్లులు ఎలా పెడుతున్నారని ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు ఆర్డబ్ల్యూఎస్ రిటర్న్ బిల్లులు కావాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. ఇప్పుడున్న టెండర్లను కూడా రద్దు చేస్తామన్నారు. ఏదేమైనా మండలంలో అధికారులు సర్పంచులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శర్మ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ విశ్వనాథ్, ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరమ్మ, పి ఆర్ జె ఈ వెంకటేశ్వర్లు, ఏపీవో అలివేలు మంగమ్మ, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి, కేసి కెనాల్ ఏ ఈ నరేష్, విద్యుత్ ఏ ఈ రాములు నాయక్, ఎంఈఓ సుభాన్ సర్పంచులు రామచంద్రుడు, మాధవరం సుశీలమ్మ, రాఘవరెడ్డి, జనార్ధన్, రవి యాదవ్, చిన్న నాగ లక్ష్మయ్య, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో 298 పోలింగ్ స్టేషన్లు ఉండగా ఫారం -6 కు సంబంధించి పురుషులు 73, స్త్రీలు 40 అలాగే ఫారం-7 కు సంబంధించి పురుషులు 6, స్త్రీలు 6, ఫారం -8 కు సంబంధించి పురుషులు 19, స్త్రీలు 22 మొత్తం అన్ని కలిపి 2009 పోలింగ్ కేంద్రాల ద్వారా 166 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

నాయీబ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - కర్నూలు : నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందాలని నాయీబ్రాహ్మణ సంఘం నేతలు పిలుపు నిచ్చారు. శనివారం నాయిబ్రాహ్మణుల కార్తీక వనమహొత్సవం కార్యక్రమం నాయీబ్రాహ్మణ అఫీషియల్స్ మరియూ ప్రోపెషనల్స్ అసోషియోషన్ ఆద్వర్యంలో ధనుంజయ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా మరూరు ఉపేంద్రబాబు, సీహెచ్ నవీన్ కుమార్, వెంకటస్వామి, అనుగొంగమద్దిలేటి స్వామి, ఆంజనేయులు, ఆత్మకూరు శివయ్య, సంతప్‌కుమార్ తోపాటు పెద్దఎత్తున్న సంఘస భ్యులు , కుటుంబ సభ్యులు , పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధువరుల పరిచయ వేధిక నిర్వహి ంచారు.

ఉల్లిగడ్డల గరిష్ట ధర రూ.4,709

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌కు శనివారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి 248 మంది రైతులు 4203 క్వింటాళ్ల ఉల్లిగడ్డలు తెచ్చారు. క్వింటా కనిష్ట ధర రూ 522 మధ్య ధర రూ.3918 గరిష్ట ధర రూ 4709 పలికింది వేరుశనగలు గరిష్ట ధర రూ.6371 ఆముదము గరిష్ట ధర 5659 మొక్కజొన్నలు గరిష్ట ధర రూ.2231 శనిగలురు 6200 ఎండు మిరపకాయలు రూ.15313 కొర్రలూరు 2821 సజ్జలు రూ 2061 వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల భీమ పథకం కొరకు రబి 2024-25 రెండో పంట వేసిన రైతులు తుఫానులు,కరువు,అకాల వర్షాలు సంభవించినప్పుడు రక్షణగా దిగుబడి ఆధారిత ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఇన్సూరెన్స్ కి ఎకరాకు విధంగా కట్టుకోవాలి శనగ - రూపాయలు 84 జొన్న - రూపాయలు 60.00 మినుము - రూపాయలు 48.00 వరి - రూపాయలు 126 కి కట్టవలెనని ఇందుకు సబంధించి పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంటు,రైతు సేవ కేంద్రం నుంచి మీరు పంటలు వేసినట్టు సర్టిఫికెట్,సెల్ నంబర్ లు జతపరచవలెనని తెలిపారు. విధంగా అమౌంటు ఎకరాకు ప్రతి రైతు ఈనెల 15 లోపు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర గాని, మీ సేవలో కానీ ,సిఎస్సి సెంటర్లో గానీ, పోస్ట్ ఆఫీస్ లో గాని తప్పక కట్టుకొనవలెనని తెలిపారు.ఇన్సూరెన్స్ కు రైతులు అమౌంట్ కట్టకుండ ఉంటె డిసెంబర్ నెలలో జనవరి నెలలో వచ్చే అకాల వర్షాల వలన కలిగే పంట నష్టం అయినప్పుడు ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ వర్తించదు .కావున రైతు సోదరులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా తక్కువ ప్రీమియంతో కవర్ చేసే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులందరూ చేరవలసిందిగా తెలియజేయడమైనది. ఈనెల 26, 27 28వ తారీకులలో అల్పపీడనం ప్రభావం వలన వర్షాలు పడే అవకాశం ఉన్నది కావున వరి సాగు చేసిన రైతులు కోతలు వీలైనంత త్వరగా చేసుకోవాలని, వర్షం పడితే ధాన్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నిరంజన్ అన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ రాష్ట్ర అంచనాల కమిటీలో సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల స్థానిక తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక న్యూ బిల్డింగ్స్ లోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు కేక్ కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, జెట్టి నాగరాజు, హనీఫ్, బజాజ్ షోరూం ఫారూఖ్, టైలర్ ఖాదర్,రాజేంద్ర, నాగూర్, బారిక్ చామల్‌మాభాష, హ్యాపీ, జెట్టి కుమార్ ,సురేష్, జెట్టి సాయి, సంజీవ రాయుడు,మాబుపీరా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భగవాన్ సాయి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు.. మానవ సేవయే మాధవ సేవ' అని బోధించి భక్తజన ఇలవేల్పుగా మారిన సత్యసాయి 99వ జన్మదిన వేడుకలు శనివారం కర్నూలు శ్రీ సత్యసాయి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ భగవాన్ సత్య సాయి వేడుకల్లో భాగంగా ఓంకారం, సుప్రభాతం, సంకీర్తన, పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయన్నారు. సాయంత్రం సంగీత విభావరి, భజన, జూల ఉత్సవం కార్యక్రమంలో కార్యక్రమంలో భక్తులు భక్తులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పుట్టపర్తి ప్రశాంతి నిలయంతోపాటు దేశవ్యాప్తంగా శ్రీ భగవాన్ సత్య సాయి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయన్నారు. వేడుకల్లో భాగంగా ఈనెల 18న సామూహిక సత్య సాయి వ్రతాలు నిర్వహించినట్లు చెప్పారు. 19 మహిళా దినోత్సవం పురస్కరించుకొని నక్షత్ర సేవలు నిర్వహించడం జరిగిందన్నారు. బాల వికాస్ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏడాది పొడవునా శిక్షణ ఇచ్చిన అనంతరం వారంతా కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. శరణాలయాలు, వృద్ధాశ్రమాలు నారాయణ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళా జిల్లా కన్వీనర్ సరోజ, సమితి కన్వీనర్ జయలు మాట్లాడుతూ ఏ సంస్థ అయినా ఒక విభాగానికి ప్రాధాన్యత ఇస్తారని , ఇక్కడ అన్ని విభాగాలకు సంబంధించి శిక్షణ ఇచ్చి సేవా కార్యక్రమం రోజున వారి సేవలను సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు బోధించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి. చంద్రశేఖర్ సాయి సంధ్య పాల్గొన్నారు.

సామాజిక భద్రత పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ద్వారా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష శని వారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యాజమాని మరణిస్తే వెంటనే అతని భార్యకు వితంతు పింఛను మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ యజమాని మరణించిన వెంటనే అందుకు సంబంధించి తగిన డాక్యుమెంట్లు అప్లోడ్ చేస్తే, తదుపరి నెలలో అతని భార్యకు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు నవంబరు 01తేదీ తర్వాత మరణించిన వారికి మాత్రమే వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే నూతన మార్గదర్శకాల ప్రకారం మొదటి నెలలో పెన్షన్ తీసుకోకపోయినా, 2వ నెలలో రెండు నెలల పెన్షన్ మొత్తాన్ని కలిపి ఇస్తారని, ఒకవేళ రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా, మూడవ నెలలో మూడు నెలల పెన్షన్ మొత్తం కలిపి ఒకేసారి అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరుసగా 3 నెలలు పింఛను తీసుకోకపోతే వారికి శాశ్విత వలసదారులుగా గుర్తించి ఆపెన్షను నిలిపివేయడం జరుగుతుందన్నారు. అయితే మూడు నెలలు పింఛను తీసుకోనివారు వారి పింఛను పునరుద్ధరించుట కొరకు విజయవాడలోని సచివాలయం కమిషనర్లను కార్యాలయాల్లో సంప్రదించి పింఛను పునరుద్ధరించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

నాణ్యమైన మద్యాన్ని అందించేందుకు అధునాతన టెస్టింగ్ యంత్రాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం అధునాతన టెస్టింగ్ యంత్రాల ద్వారా పరీక్షలను నిర్వహించి నాణ్యమైన మద్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు.శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాంప్లెక్స్‌లో ఉన్న రీజినల్ ఎక్సైజ్ లేబరేటరీని కలెక్టర్ సందర్శించారు.కొత్తగా వచ్చిన టెస్టింగ్ మిషినరీ,ఇన్స్ట్రుమెంట్‌ల ద్వారా లాబోరేటరిలో జరుగుతున్న అన్ని రకాల పరీక్షలు,టెస్టింగ్ పద్ధతులు,రిపోర్ట్‌లు పొందుపరిచే వివరాలు, పరికరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు డిస్టిలరీస్‌లో తయారయ్యే మద్యం నాణ్యతను, పరిమాణాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం గ్యాస్ క్రొమోటోగ్రఫీ, అటామిక్ అబ్జార్షన్ స్పెక్ట్రోస్కోపీ యంత్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం ఈ యంత్రాల ద్వారా మద్యం నాణ్యతను,పరిమాణాన్ని పరీక్షించడం జరుగుతోందన్నారు. హయ్యర్ ఆల్కహాల్స్,కాపర్,లెడ్ లాంటి లోహాలు పరిమితి లోపు ఉన్నాయా లేదా పరీక్షించి నాణ్యమైన మద్యంను అందించడం జరుగుతోందన్నారు.నాణ్యమైన మద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్ సహాయ కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు.అంతకుముందు సహాయ కమీషనర్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,కెమికల్ ఎగ్జామినర్ హరిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వెల్దుర్తి : మండల కేంద్రంలో సంత బజార్లో ఉన్న సాయి బాబా మందిరంలో పుట్టపర్తి సాయిబాబా 99వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. ముందుగా పారిశ్రామిక వేత సాయి ప్రసాద్, శారద విద్యానికేతన్ కరస్పాంటెడ్ జల ప్రతాప్‌లు, సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ కరస్పాండెంట్ రమణాచలం, సత్య సాయి స్కూల్ కరస్పాండెంట్ రమణ, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు చేపడితేనే నిధులు

విశాలాంధ్ర -చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కొరకు గృహాలు మంజూరు చేసిన లబ్ధిదారులు తక్షణమే గృహ నిర్మాణ పనులను చేపట్టాలని లేనియెడల నిధులు మంజూరు కావని హౌసింగ్ డిఈ ఆదినారాయణ అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం మండల కేంద్రమైన చిప్పగిరి లో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ పనులను పరిశీలించారు.కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక స్టాంటన్‌పురం నందు రూ.1.10 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నగరపాలక కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, డిఎంహెచ్ఓ డా.ఎల్.భాస్కర్,నగరపాలక ఎస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ గిరిరాజు, ఏఈ ఖాసిం వలి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని కంబాలపాడు, ఎరుకల చెరువు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ ఓటింగ్ నమోదు ప్రక్రియను ఏర్పాటు చేశారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల దగ్గర బి ఎల్ వో లు మరియు వీఆర్వోలు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు ఓటుకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. నూతనంగా ఓటు నమోదు చేసుకొనుట సవరించుకొనుట సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మండలంలో 6 ఫారం 18 , 7 ఫారం 1, 8 ఫారం 7 దరఖాస్తులు మొత్తం దరఖాస్తులు 26 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి తాసిల్దార్ చంద్రశేఖర్, వీఆర్వో ప్రహల్లాద, కంప్యూటర్ ఆపరేటర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.